మహిళల స్వయం ఉపాధికి ప్రోత్సాహం

- నామ మాత్రపు ఫీజులతో వివిధ రంగాల్లో శిక్షణ
- వ్యాపారులుగా రాణిస్తున్న ఔత్సాహిక మహిళలు
- సెట్విన్‌లో ఐదేళ్లలో 40 వేల మందికి శిక్షణ

"యూసుఫ్‌గూడకు చెందిన ఓ గృహిణి భర్త ఆటో డ్రైవర్, ముగ్గురు పిల్లలు. ఆటో నడపగా వచ్చే డబ్బులు సరిపోక ఆర్థికంగా ఇబ్బంది పడేవారు. దీనికి తోడు కరోనా రావడంతో వారు ఆర్థికంగా నష్టపోయారు. ఇదే సమయంలో సెట్విన్‌లో ఫ్యాషన్ డిజైనింగ్ నేర్చుకున్న గృహిణి ఇప్పుడు బోటిక్ ఏర్పాటు చేయడంతో పాటు మరో ఆరుగురికి ఉపాధి అవకాశాలు కల్పించే స్థాయికి ఎదిగింది."

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి)



టైలరింగ్‌లో శిక్షణ పొందుతున్న మహిళలు

వీరిద్దరే కాదు ఎంతో మంది మహిళల మోహాల్లో సంతోషాన్ని నింపింది యూసుఫ్‌గూడలోని సెట్విన్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే కోర్సులను ఎంపిక చేసుకొని వాటిని నిష్ణాతులైన ట్రైనర్‌లతో శిక్షణ ఇప్పిస్తూ స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సంస్థ తోడ్పాటును అందిస్తోంది. సెట్విన్ తర్ఫీదు పొందిన అనేక మంది మహిళలు ప్రస్తుతం వివిధ రంగాల్లో రాణిస్తున్నారు. కొందరైతే ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి చేరారంటే అతిశయోక్తి కాదు. పలువురు రాజకీయంగా, సినీ పరిశ్రమలో కూడా రాణిస్తున్నారు.

40 వేల మందికి శిక్షణ

యూసుఫ్‌గూడ సెట్విన్‌లో మంచి భవనం, వసతులు ఉండటంతో చాలా మంది వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ శిక్షణ పొందుతుంటారు. 2020 నుంచి 2025 మార్చి వరకు సుమారు 40,000 మంది మహిళలు ఇక్కడ శిక్షణ పొందారు. వీరిలో మెజారిటీ మహిళలు స్వయం ఉపాధి అవకాశాలు ఏర్పాటు చేసుకొని మరికొంత మంది మంచి కంపెనీల్లో ఉద్యోగాలు సంపాదించి ఆర్జిస్తున్నారు. మహిళలు ఆర్థిక స్వావలంభన సాధించాలనే తపనతో ఏర్పాటు అయిన సెట్విన్‌లో శిక్షణ పొందిన వారిలో 60 శాతం మంది ఆర్థికంగా స్థిర పడ్డట్టు గుణాంకాలు చెబుతున్నాయి. ఎంతో అభాగ్యులను అక్కున చేర్చుకొని సెట్విన్ వివిధ రంగాల్లో నిష్ణాతులుగా చేసి ప్రోత్సాహం అందిస్తున్నారు.

ఏడు కోర్సులు.. మూడు నెలలు శిక్షణ

యూసుఫ్‌గూడ సెట్విన్ ట్రైనింగ్ సెంటర్‌లో మహిళలకు ఏడు విభాగల్లో మూడు నెలలు ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5గంటల వరకు శిక్షణ ఇస్తారు. ఎంఎస్ ఆఫీస్, అకౌంటింగ్ ప్యాకేజి, గార్మెంట్ మేకింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, టెక్స్‌టైల్ డిజైనింగ్‌తో పాటు మెహందీ డిజైనింగ్‌లో శిక్షణ ఇచ్చి వ్యాపారం చేసుకోవడానికి మెలకువలు నేర్పిస్తారు. 3నెలల కాలనికి అతి స్వల్పంగా రూ.1500 నుంచి రూ.3000 వరకు ఫీజు ఉంటుంది. శిక్షణ అనంతరం సెట్విన్ ప్రధాన కార్యాలయంలో రాత పరీక్ష నిర్వహించి సర్టిఫికేట్ అందచేస్తారు.

" కృష్ణానగర్‌కు చెందిన యువతి పదో తరగతి వరకు చదివింది. ఈ విద్యార్హత తగిన ఉద్యోగం రాలేదు. స్నేహితుల ద్వారా సెట్విన్ గురించి తెలుసుకుంది. అక్కడ మూడు నెలల పాటు ఎంఎస్ ఆఫీసుతో పాటు అకౌంటింగ్‌లో శిక్షణ పొందింది. ప్రస్తుతం ఓ ఎంఎన్‌సీ కంపెనీలో హెచ్‌ఆర్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం చేస్తూ నెలకు మంచి జీతం సంపాదిస్తోంది. అంతే కాకుండా అదే కంపెనీలో ఓ యువకుడిని వివాహం చేసుకొని సంతోష కరమైన జీవితం సాగిస్తుంది."

వ్యాపారం ఎలా చేయాలో నేర్పుతున్నాం



సుమారుగా 90రోజులు వివిధ అంశలపై మూడు నెలలు టైలరింగ్‌లోని 8 రకాల పనులకు శిక్షణ ఇచ్చాం. శిక్షణ పూర్తి చేసిన వాళ్లు సొంతంగా వ్యాపారం ఎలా చేయాలో ట్రైనింగ్‌లో నేర్పిస్నాం. చదువు రాని గృహిణిలు, ఉన్నత చవుదు చదువుకొని ఇంటిలో ఉంటున్న మహిళలు శిక్షణలో ఉన్నారు. శిక్షకురాలు చెప్పింది విని పనిపై శ్రద్ధతో చక్కగా నేర్చుకుంటున్నారు.

- ఆరుట్ల పారిజాతమా-యూసుఫ్‌గూడ సెట్విన్, ట్రైనింగ్ కోర్డినేటర్

టైలరింగ్ పూర్తి చేసి ఉపాధి పొందుతా



నా స్నేహితురాలు సెట్విన్‌లో ట్రైనింగ్ చేసి వ్యాపారం చేస్తోంది. ఆమె ద్వారా నేను టైలరింగ్‌లో శిక్షణా తీసుకొవడానికి వచ్చా. టైలరింగ్‌లో కటింగ్, ఫ్యాషన్ డిజైనింగ్‌తో శిక్షణ నేర్పుతున్నారు. టైలరింగ్ పూర్తి చేసి ప్రభుత్వం గిరిజనులకు అందించే ఆర్థిక సహాయన్ని అందుకొని స్వయం ఉపాదిని పొందుతా. కొత్త కొత్త ఫ్యాషన్ డిజైనింగ్, ప్రింటింగ్ కూడా నేర్పుతున్నారు.

- దేవి

మెహిందీకి మంచి డిమాండ్ ఉంది



శుభకార్యాలు జరుగుతున్నప్పుడు మెహిందీకి మంచి డిమాండ్ ఉంది. మెహిందీ చేతికి అందంగా, అకర్షణీయంగా పెట్టడం శ్రద్ధతో నేర్చుకుంటున్న. శిక్షణ పూర్తి చేసిన తరువాత సొంతంగా ఈవెంట్‌లు చేస్తూ కొంతమందికి పని కల్పిస్తా. వ్యాపారంలో వచ్చిన సొమ్ముతో కుటుంబానికి అసరా అవుతా.

- లత



విజేతలను సన్మానిస్తున్న పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు

పవర్ లిఫ్టింగ్ విజేతలకు సన్మానం

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్- 2025లో బంగారు, కాంస్యపతకాలు సాధించిన విజేతలను బీకేగూడలోని తెలంగాణ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి రమేష్‌గౌడ్ సన్మానించారు. ఇటీవల ఈ చాంపియన్ షిప్‌ను రామంతాపూర్‌లోని జీహెచ్‌ఎంసీ మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌లో యునైటెడ్ బార్ బెల్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళల విభాగం రంగారెడ్డి జిల్లా నుంచి 76 కిలోల వెయిట్‌లో నాగజ్యోతి 2వ స్థానంలో నిలిచి కాంస్య పతకం, పురుషుల విభాగంలో 53 కిలోల వెయిట్‌లో సోను కుమార్ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించారు. ఈ పతకాలు సాధించిన క్రీడాకారులను రమేష్‌గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

అమీర్‌పేట, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ట్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్- 2025లో సబ్ జూనియర్ కేటగిరి స్ట్రాంగ్ మ్యాన్ విభాగంలో బంగారు పతకం సాధించిన కె.వాసు, స్ట్రాంగ్ మ్యాన్ ఉమెన్ విభాగంలో బంగారు పతకం సాధించిన వైశావిరెడ్డిలను ఏషియన్ గేమ్స్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్, సాయిబాబానగర్ అధ్యక్షుడు అర్జున్ పటేల్‌గౌడ్ అభినంధించారు. ఈ సందర్భంగా ఇరువురు విజేతలకు క్యాష్ ప్రైజ్‌ను అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో చాంపియన్‌షిప్ నిర్వాహకులు కె.దయానంద్ రెడ్డి, టి.కౌశిక్ తదితరులు ఉన్నారు.

27న రజతోత్సవ సభకు భారీగా తరలాలి



ఉప్పలపాటి అనూషరామ్

అమీర్‌పేట, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 27న వరంగల్‌లో బీఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న రజతోత్సవ మహాసభకు డివిజన్ నుంచి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి రావాలని బీఆర్ పార్టీ సీనియర్ నాయకురాలు ఉప్పలపాటి అనూషరామ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అధిష్ఠానం ఆదేశాల మేరకు సోమవారం తన నివాసం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనుషరామ్ మాట్లాడుతూ కనీవినీ ఎరుగని రీతిలో వరంగల్‌లో జరిగే మహాసభకు ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి సమారు 10వేల మంది తరలి వెళ్లేలా సన్నహాలు చేస్తున్నమని వివరించారు. ఈ మహాసభ విజయవంతానికి ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులు కావాలని ఆమె పిలుపునిచ్చారు.



సుందర్‌నగర్ రెసిడెన్స్ కల్చరల్ అసోసియేషన్ కార్యవర్గం

సుందర్‌నగర్ రెసిడెన్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

బేగంపేట, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్‌లోని సుందర్‌నగర్ రెసిడెన్స్ కల్చరల్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నికలు ఆదివారం జరిగాయి. 2025-2027 సంవత్సరానికి గాను జరిగిన ఎన్నికల్లో ప్రెసిడెంట్‌గా కంజర్ల అమరనాద్, ప్రధాన కార్యదర్శిగా ఎ.రవికుమార్, జాయింట్ సెక్రటరీగా జి.వి జయకుమార్, కోశాధికారి జి.బి.జి తిలక్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబరు ఎస్. నరేందర్‌రావును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం పాటు తెలిపారు.

'వేసవి సెలవులను అధ్యాత్మికంగా గడపండి'



వేసవి శిక్షణ శిబిరం గురించి ప్రచారం చేస్తున్న హరేకృష్ణ మూమెంట్ ప్రతినిధులు

బంజారహిల్స్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): పిల్లలు వేసవి సెలవులను అర్థవంతంగా, సంస్కృతీ సంప్రదాయాలు, ఆనందంతో గడపడానికి సుమేధసా సంస్థ హరేకృష్ణ కల్చర్ క్యాంప్- 2025 నిర్వహిస్తుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. సోమవారం ఏప్రిల్-24 నుంచి మే-17 వరకు జరిగే క్యాంప్ ఉదయం 8.45గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు 6సంవత్సరాల పిల్లల నుంచి 16సంవత్సరాల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్యాంప్‌కు హాజరైె చిన్నారులకు అల్పాహారం, భోజనం, పండ్ల రసాలు ఉచితంగా అందిస్తుందన్నారు. వివరాలకు 81436-55188, 96400 86664, 93969 56984 నంబర్‌లలో సంప్రదించాలని పేర్కొన్నారు.



బ్యాడ్మింటన్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాలనీ సంక్షేమ సమితి ప్రతినిధులు, చిన్నారులు

బ్యాడ్మింటన్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం

పంజాగుట్ట, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): మధురానగర్ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో డీ.సీ.హెచ్.ఎస్.ఎన్ రాజు ఇండోర్ స్టేడియంలో 13 సంవత్సరాల లోపు చిన్నారుల కోసం బ్యాడ్మింటన్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ప్రారంభమైంది. సమితి అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మనోహర్‌రావు సోమవారం ఈ క్యాంపును ప్రారంభించారు. జూన్ 7 వరకు క్యాంప్ కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి కోడె సాంబశివరావు, సంయుక్త కార్యదర్శి హన్మంతరావు, గంగారెడ్డి, సత్యనారాయణ రాజు, చిన్నారులు, కోచ్‌లు పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆలయంలో బోనాల పూజ

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): డివిజన్ పరిధిలోని నవ దుర్గమ్మ ఆలయంలో ఎ.వి. మల్లేష్, బాలమణి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పూజ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి.వి. రవిశేఖర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రేఖ, సన్నిగౌడ్, ఆనంద్, లక్ష్మణ్, నాగరాజు, భరత్ తదితరులు పాల్గొన్నారు.



దుర్గమ్మ పూజలో పాల్గొన్న డాక్టర్ పి.వి రవిశేఖర్ రెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు

కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి

- అంబేడ్కర్ ఓపెన్ వర్సిటీలో

కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరవధిక సమ్మె



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న కాంట్రాక్టు అధ్యాపకులు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను వెంటనే క్రమబద్ధీకరించాలని అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు సోమవారం జూబ్లీహిల్స్‌లోని డా.బీ.ఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీలో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు నిరవధిక సమ్మె చేపట్టారు. యూనివర్సిటీ ప్రాంగణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని, ఆలోపు యూజీసీ పే స్కేల్ (బేసిక్, డీఏ, హెచ్‌ఆర్ఏ, 3 శాతం ఇంక్రిమెంట్)తో కూడిన ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డా.కె.అవినాష్, ప్రధాన కార్యదర్శి డా.ఎం.కిషోర్, సలహాదారులు డా.నర్సింహ, డా.విజయ్, ఉపాధ్యక్షులు కె.ఉమాదేవి, సంయుక్త కార్యదర్శి డా.పి.రాధాకృష్ణ, కోశాధికారి డా.వై.కుమార్, ఈసీ సభ్యులు డా. మోయినుద్దీన్, డా.రామకృష్ణ, కాంట్రాక్టు అధ్యాపకులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారమే లక్ష్యం : శ్రీనివాస్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్

పంజాగుట్ట, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం జారీ చేసే టెండర్ల ద్వారా కాంట్రాక్టులు పొంది పనులు ముగించినా బిల్లు రాకపోవడంతో కాంట్రాక్టర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారని నేషనల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జాతీయ స్థాయిలో కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అసోసియేషన్ ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. అసోసియేషన్ ఆవిర్భావం సందర్భంగా సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డిలతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం జారీ చేసే టెండర్ల ద్వారా కాంట్రాక్టులు పొంది పనులు ముగించినా బిల్లు రాకపోవడంతో కాంట్రాక్టర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సంవత్సరాల తరబడి బిల్లుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా స్పందించే వారే లేకుండా పోతున్నారని వాపోయారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమ సమస్యలపైన ప్రత్యేక దృష్టి సారించి వాటిని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ కోశాధికారి ఎన్.శ్రీధర్ రావు, సంయుక్త కార్యదర్శి రాజేష్ బోయ, శ్రీనివాస్, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

చిన్న పొరపాట్లే అగ్ని ప్రమాదాలకు కారణం

ఫిలింనగర్ అగ్నిమాపక అధికారి పండల రమేష్

ఇంటర్వ్యూ...



బంజారాహిల్స్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): వేసవిలో భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. బయటకు వెళ్లాలంటే నగరవాసులు జంకుతున్నారు. ఇక చిన్నపాటి అగ్గి రాజుకుంటే అది పెద్ద ప్రమాదానికే దారి తీస్తోంది. ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లతోంది. మంటలు చెలరేగగానే క్షణాల్లో వచ్చి వాటిని అదుపు చేసేందుకు అగ్నిమాపక సిబ్బంది పడే కష్టాలు వర్ణణాతీతం. అస్తి, ప్రాణ నష్టం జరుగకుండా కాపాడటంతో పాటు మండుటెండలో మంటలను అర్పడం కత్తి మీద సాము లాంటిదే. అయితే, మనం చేసే చిన్న పొరపాట్లే పెద్ద అగ్ని ప్రమాదాలకు కారణమవుతున్నాయని ఫిలింనగర్ అగ్నిమాపక అధికారి పండల రమేష్ అంటున్నారు. ప్రమాదాలపై అవగాహన ఉంటే ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చని తెలిపారు. అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా ఆయన 'ఆంధ్రజ్యోతి'కి ప్రత్యకంగా ఇంటర్వ్యూ ఇచ్చారు..

ఆంధ్రజ్యోతి : అగ్ని ప్రమాదాలకు ప్రధాన కారణం ఏంటి?

అగ్నిమాపక అధికారి : మన నిర్లక్ష్యమే ప్రమాదాలకు దారి తీస్తుంది. షాపింగ్ మాల్స్‌లలో అట్టపెట్టలను పెద్ద గుట్టగా సెల్లార్‌లో వేసి ఉంచుతారు. వాటికి దగ్గరలో స్విచ్ బోర్డులు ఉంటాయి. చిన్న మిరుగు వచ్చినా వెంటనే అవి అంటుకొని మంటలు ఎగిసిపడతాయి. హోటల్స్‌లో ఓవెన్‌ల కారణంగా అధికంగా ప్రమాదాలు జరుగుతుంటాయి. పాత భవనాల్లో విద్యుత్ వైరింగ్‌లో లోపాలు ఉంటాయి. వేసవిలో ఏసీ, ఫ్రిడ్జ్, ఫ్యాన్ ఇలా అన్ని ఒకేసారి వాడుతుండటంతో విద్యుత్ వైర్లతో భారం పడి షార్ట్ సర్క్యూట్ జరిగి మండే స్వభావం ఉన్న వాటికి నిప్పు అంటుకోవడంతో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతుంటాయి.

ఆంధ్రజ్యోతి : భారీగా మంటలు చెలరేగినప్పుడు మీరు ఎలా వ్యవహరిస్తారు.

అగ్నిమాపక అధికారి : మంటలు అంటుకున్న వెంటనే సమాచారం వస్తే పెద్దగా సమస్య ఉండదు. కానీ, పూర్తిగా విస్తరించిన తరువాత వాటిని అదుపులోకి తేవడం చాలా ఇబ్బందిగా ఉంటుంది. లోపలికి వెళ్లేందుకు అవకాశం ఉండకపోవడంతో సిబ్బంది కింది నుంచే స్ప్రేయర్‌తో నీటిని చిమ్ముతారు. అగ్ని ఎక్కడ రాజుకుందో అంచనా వేయలేకపోతే మల్టీ పర్పస్ స్ప్రెయర్‌లతో నలుమూలల నీటిని పంపింగ్ చేస్తాం.

ఆంధ్రజ్యోతి : నీటితోనే ఎలాంటి ప్రమాదాలనైనా నివారించవచ్చా?

అగ్నిమాపక అధికారి : అట్టలు, సీలింగ్ పాల్స్, కార్డ్‌బోర్డులు ఇలాంటివి అంటుకుంటే వీటిని టైప్ ఏ గా గుర్తించి నీటిని చిమ్ముతాము. గ్యాస్, అయిల్, రసాయనాల ద్వారా ప్రమాదం జరిగితే దీన్ని బీ టైప్‌గా గుర్తించి ప్రత్యేకంగా ఫోమ్‌ను వాడతాము. ఇది మంటలు అంటుకున్న ప్రాంతంలో ప్రాణవాయువును లాగేసుకుంటుంది. దీంతో మంటలు అదుపులోకి వస్తాయి. ఇక ఇనుము అంటుకుంటే పొడర్‌ను చల్లి అర్పేస్తాం.

ఆంధ్రజ్యోతి : అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా ఏం చేస్తారు?

అగ్నిమాపక అధికారి : వారోత్సవాల్లో అగ్ని ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన తీసుకువచ్చేందుకు మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నాం. అగ్ని ప్రమాదం అనగానే చాలా మంది భయపడిపోతారు. ఈ సమయంలో ప్రమాదంలో చిక్కుకున్న వారిని ఎలా రక్షించాలో కూడా వారికి అంతుపట్టదు. ప్రమాదాలు జరిగిన తరువాత ఎలా వ్యవహరించాలి అనే అంశాలపై మా సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహిస్తుంది. షాపింగ్‌మాల్స్, అపార్ట్‌మెంట్స్, పెద్ద కంపెనీల్లో ఈ మాక్ డ్రిల్ చేసి చూపిస్తాం.

ఆంధ్రజ్యోతి : ప్రమాదం జరగగానే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

అగ్నిమాపక అధికారి : అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101కు సమాచారం అందించాలి. ఆ తరువాత దగ్గరలో ఉన్న అగ్ని నివారణ మార్గాలను అన్వేషించాలి. సీజ్ ఫైర్, నీటిని చిమ్మడం వల్ల మంటలు అదుపులోకి వచ్చే అవకాశాలు ఉంటాయి. అలాగే మంటల్లో చిక్కుకున్న వారికి శ్వాస ఆడక స్పృహ తప్పి పడిపోతారు. వీరికి వీలైనంత త్వరగా అక్సిజన్ అందించే ప్రయత్నం చేయాలి. ప్రతి షాపింగ్ కాంప్లెక్స్, ఆస్పత్రి, పాఠశాలల అవరణలో వాయువు అందించే బెలూన్‌లు అందుబాటులో ఉంటాయి.

సీనియర్ సిటిజన్స్ సమస్యలను పరిష్కరించండి



జె.ఎస్.టి సాయి

బేగంపేట, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): సీనియర్ సిటిజన్స్‌కు చేయూత నివ్వడంతో పాటు వారి సమస్యలను పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు జె.ఎస్.టి సాయి కోరారు. మోడల్ కాలనీలోని తన నివాసంలో ఏర్పాటు చేసన విలేకరుల సమావేశంలో సీనియర్ సిటిజన్స్ సమస్యలపై ఆయన మాట్లాడారు. ప్రతి మున్సిపల్ కార్పోరేషన్‌లోని ప్రతి సర్కిల్‌లో 5 డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి డేకేర్ సెంటర్‌కు ఎలక్ట్రానిక్ ట్రెడ్‌మిల్ ఇవ్వడం వల్ల వృద్ధులకు ఉపయోగంగా ఉంటుందన్నారు. సెంటర్‌కు ఇచ్చే గౌరవ వేతనాన్ని రూ.6 వేల నుంచి రూ.10 వేలకు పెంచాలని ఆయన కోరారు. కొన్ని సంవత్సరాలుగా సెంట్రల్ కమిటీ, సర్కిల్ కమిటీకి ఎన్నికలు నిర్వహించడం లేదని అన్నారు. ఎన్నికలు నిర్వహించి ప్రజాస్వామ్య పద్ధతిలో వాటిని నడిపించేలా అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ మేరకు ఇప్పటికే ఉన్నత అధికారులతో పాటు ప్రజాభవన్‌లోని ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చినట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సీనియర్ సిటిజన్స్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

● సంతాప సభ



రోమన్ క్యాతలిక్ చర్చి పెద్ద పోప్ ఫ్రాన్సిస్ మరణించడంతో బేగంపేటలోని చికోటిగార్డెన్‌లో గల హోలీ ట్రినిటీ చర్చ్‌లో జరిగిన పోప్ సంతాప సభలో పోప్ ఫ్రిన్సిస్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న పాదర్ జ్ఞాన ప్రకాశ్ తదితరులు

- బేగంపేట, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి)

గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): మూర్చ వ్యాధితో కిందపడి గాయాలై చికిత్స పొందుతున్న వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన మధురనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణానగర్, వెంకటగిరికి చెందిన సయ్యద్ ఖాదర్(41) ఆటో డ్రైవర్. ఈ నెల 11న ఆటో తీసుకోని రహ్మత్‌నగర్ ఆటో స్టాండ్‌కు వచ్చాడు. చౌరస్తాలో మూర్చ వచ్చి కింద పడిపోయాడు. నుదట, కాలుపై గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో సోమవారం మృతి చెందినట్లు భార్య మేరాజ్ బేగం మధురనగర్ పోలీసులకు తెలిపారు.

మహిళ స్నానం చేస్తుండగా వీడియో తీసిన వ్యక్తి అరెస్ట్

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ఓ మహిళ స్నానం చేస్తుంటే రహస్యంగా వీడియోలు తీసిన వ్యక్తిని మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ మహిళ మధురానగర్‌లో ఉంటూ వస్త్రాల దుకాణంలో పని చేస్తుంది. సోమవారం ఉదయం 11గంటల సమయంలో బాత్ రూంలో స్నానానికి వెళ్లగా కిటికీపై సెల్‌ఫోన్ అమర్చి ఉంది. వెంటనే భర్తతో కలిసి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కమ్యూనిటీ హాల్‌లో కరెంట్ పని చేసే ఎం.కుమార్‌ని అదుపులోకి తీసుకొని విచారించగా గత 5సంవత్సరాలుగా ఎంతో మంది మహిళల వీడియోలు తీశానని అంగీకరించాడు.

ముంపు సమస్యలకు చెక్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు నిర్ణయం ● నాలా పూడికతీత పనులపై కసరత్తు



కంటోన్మెంట్ బోర్డు

సికింద్రాబాద్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో ముంపు సమస్యలకు చెక్ పెట్టాలని, దీని కోసం ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేయాలని సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు యంత్రాంగం యోచిస్తోంది. దీనిలో భాగంగా నాలా పూడికతీత పనులపై కసరత్తు ప్రారంభించింది. దీనికిగాను టెండర్ల ప్రక్రియకు సోమవారం శ్రీకారం చుట్టింది. త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి, పనులు చేపట్టాలని నిర్ణయించింది. తద్వారా రానున్న వర్షాకాలంలో కాలనీలు, బస్తీలను వరద ముంపు బారి నుంచి రక్షించడంపై దృష్టి సారించింది.

గత ప్రభుత్వ చొరవతో తగ్గిన సమస్య

గత ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసి, పాయ్‌గా కాలనీ వద్ద నాలాను అభివృద్ధి చేసింది. దాంతో చుట్టుపక్కల కాలనీలు వరద ముంపు బారిన పడడం లేదు. దీంతో కంటోన్మెంట్ బోర్డు యంత్రాంగానికి, ఇటు పలు కాలనీల ప్రజలకు ఉపశమనం కలిగింది. కాగా సికింద్రాబాద్ బోర్డు యంత్రాంగానికి మిగతా ప్రాంతాలు వరద ముంపు బారిన పడకుండా చర్యలు తీసుకునే వెసులుబాటు కలిగింది. ప్రతి ఏడాదిలా ఈ సంవత్సరం కూడా పూడికతీత పనులపై ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించింది. సోమవారం పూడికతీత పనుల నిర్వహణకు సంబంధించిన టెండర్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. 10, 15 రోజుల్లో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి, మే నెల మొదటి వారంలో క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించడంపై దృష్టి సారించింది. రెండు ప్రధాన నాలాలకు ఇరువైపులా ఉండే కీలక పాయింట్లు.. బాపూజీనగర్ వంతెన, పార్క్‌వ్యూ ఎన్‌క్లేవ్, జయనగర్, చిన్నతోకట్ట, చంద్రబాబునాయుడునగర్, మార్గదర్శి కాలనీ, పాయ్‌గా కాలనీ, కృపానంద హాలు, బూసారెడ్డిగూడ, బాలంరాయిల వద్ద పూడికతీత చేపట్టడానికి సిద్ధమవుతోంది.



నాలాల్లో పూడికతీత తీస్తున్న ఎక్స్‌కవేటర్(ఫైల్)



నాలాల్లో పూడిక తీసి లారీలో వేస్తున్న ఎక్స్‌కవేటర్ (ఫైల్)

రెండు ప్రధాన నాలాలు

మూడు లక్షల మందికి పైగా జనాభా ఉన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ మీదుగా రెండు ప్రధాన నాలాలు వెళుతున్నాయి. హస్మత్‌పేట్ నాలా బోయినపల్లిలోని ప్రొగ్రెసివ్ కాలనీ వద్ద ప్రారంభమై పార్క్‌వ్యూ ఎన్‌క్లేవ్, సేల్ కాలనీ, బాపూజీనగర్ వంతెన, ధనలక్ష్మి కాలనీ, జయనగర్ కాలనీ, చిన్నతోకట్ట వంతెన, ఎయిర్‌పోర్టు రన్‌వే కింద నుంచి రసూల్‌పురా, చంద్రబాబునాయుడునగర్, కట్టమైసమ్మ, మార్గదర్శి కాలనీ, విమాన్‌నగర్ వంతెన, పాయ్‌గా కాలనీల వరకు కొనసాగి హుస్సేన్‌సాగర్‌లో కలుస్తుంది. అలాగే పికెట్ నాలా మహేంద్రా హిల్స్‌లో ప్రారంభమై వాసవీనగర్, లక్ష్మినగర్, రైల్వే కాలనీ, కృపానంద హాల్, కృపా అపార్ట్‌మెంట్స్, జూబ్లీ బస్ డిపో, స్వీకార్ ఉప్‌కార్, జింఖాన మైదానం కింద నుంచి బాలంరాయి వంతెన, పాయ్‌గా కాలనీ వద్ద హస్మత్‌పేట్ నాలాతో పాటు, హుస్సేన్‌సాగర్‌లో కలుస్తుంది. ఈ రెండు ప్రధాన నాలాలకు ఇరువైపులా పలు కాలనీలు, బస్తీలు ఉన్నాయి. వర్షాకాలంలో ఈ నాలాలు కొన్ని చోట్ల పొంగి, వరద నీరు తీవ్ర ఇబ్బందులు సృష్టిస్తుంది. ముఖ్యంగా పాయ్‌గా కాలనీ, విమాన్‌నగర్ కాలనీలు గతంలో తీవ్ర ముంపుకు గురై, స్థానికులు వారం రోజుల వరకు ఇళ్లకే పరిమితం కావాల్సిన దుస్థితి ఉండేది,

ప్రజలు సహకరించాలి

ముంపు బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దృష్టి సారించాం. మే మొదటి వారంలో నాలా పూడికతీత పనులు ప్రారంభించాలని కృతనిశ్చయంతో ఉన్నాం. వరద ముంపు సమస్య పరిష్కారానికి ప్రజలు కూడా సహకరించాల్సిన అవసరం ఉంది. నాలాల్లో చెత్తచెదారం, వ్యర్థాలు వేయకూడదని విజ్ఞప్తి చేస్తున్నాం.

వీటివల్ల వర్షపునీరు ముందుకు వెళ్లకుండా అడ్డంకులు ఏర్పడి నాలా పరివాహక ప్రాంతాలు ముంపు బారిన పడే ప్రమాదం ఉందన్న వాస్తవాన్ని ప్రజలు గ్రహించాలని కోరుతున్నాం.

- మధుకర్ నాయక్, సీఈఓ, సికింద్రాబాద్ కంటోన్మెంట్

కమ్యూనిటీ హాల్ నిర్మించాలని వినతి



ఎమ్మెల్యేను కలిసిన కంటోన్మెంట్ ప్రాంత వాసులు

అడ్డగుట్ట ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : కంటోన్మెంట్ నియోజకవర్గం 7వ వార్డులో కమ్యూనిటీహాళ్లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు సోమవారం తుకారాం గేట్‌లోని ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కాలనీ వాసులు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న గాంధీ కమ్యూనిటీ హాలు డంపింగ్ యార్డుగా మార్చడంతో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. అదేవిధంగా లాల్‌బజారు, తిరుమలగిరిలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్స్ అవసరం ఉందని వినతిపత్రంలో పేర్కొన్నారు. జీఎల్ఆర్ సర్వే నంబరు 277లోని 2000 గజాల స్థలం నిరూపయోగంగా ఉందని ఇక్కడ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాలు నిర్మించాలని ఎమ్మెల్యేకు సూచించామన్నామని వారు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే కాలనీ వాసులు ఇచ్చిన సమస్యలపై సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని కాలనీ బస్తీవాసులకు హామీ ఇచ్చారు.

టీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి నియామకం



వెంకట్

సికింద్రాబాద్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హైదరాబాద్ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శిగా సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు చెందిన సీనియర్ జర్నలిస్టు రామడుగు వెంకట్ నియమితులయ్యారు. ఈ మేరకు టీయూడబ్ల్యూజే అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతిసాగర్‌లు నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రామడుగు వెంకట్ మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాతోపాటు లష్కర్‌లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, యూనియన్ పటిష్టతకు కృషి చేస్తానని చెప్పారు. తనను కార్యనిర్వహణ కార్యదర్శిగా నియమించినందుకు అల్లం నారాయణ, మారుతిసాగర్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



ఫిట్‌నెట్ సర్టిఫికెట్ల కోసం గాంధీ ఆస్పత్రికి వచ్చిన అమర్‌నాథ్ యాత్రికులు

అమర్‌నాథ్ యాత్రికులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు

అడ్డగుట్ట, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : అమర్‌నాథ్ యాత్రకు వెళుతున్న యాత్రీకులు గాంధీ ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం ఫిట్‌నెస్ సర్టిఫికెట్ కోసం ఆస్పత్రిలో బారులు తీశారు. ప్రతి సోమ, బుధ, శుక్రవారాల్లో ఇక్కడ ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు ఇస్తారు. ఆస్పత్రి మొదటి అంతస్తులో మెడికల్ రికార్డు సెక్షన్‌లో నిర్వహించిన ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల కోసం వివిధ ప్రాంతాల నుంచి యాత్రీకులు వచ్చారు. రక్త పరీక్షలు, ఎక్స్‌రే వంటి రిపోర్టులు పరిశీలించిన వైద్యులు సర్టిఫికెట్లను జారీ చేశారు.



వరంగల్‌లో 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిరావాలని స్టాలిన్, నాగు, వేణు, పద్మల ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్ పెయింటింగ్‌లో పాల్గొన్న మెట్టుగూడ కార్పొరేటర్ ఆర్.సునీత.

- (చిలకలగూడ, ఆంధ్రజ్యోతి)

భారత రాజ్యాంగ పరిరక్షణకు ఉద్యమించాలి



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న డీబీఎఫ్ బృందం

అడ్డగుట్ట, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : భారత రాజ్యాంగ పరిరక్షణకు ఉద్యమించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన సూచించారు. సోమవారం తుకారాంగేట్‌లోని లాలాగూడ రైల్వే స్టేషన్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోట్లాది మంది అణగారిన వర్గాల జీవితాలలో వెలుగులు నింపిన భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు జరుగుతున్న కుట్రలను వ్యతిరేకించాలన్నారు కార్యక్రమంలో డీబీఎఫ్ నాయకులు ఉమ, ఐశ్వర్యలు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

కమిటీలను ఏర్పాటు చేస్తాం

బౌద్ధనగర్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): బౌద్ధనగర్ డివిజన్లో అన్ని మోర్చాల కమిటీలను ఏర్పాటు చేస్తామని బీజేపీ మహంకాళి జిల్లా కార్యదర్శి రామిరెడ్డి అన్నారు. సోమవారం వారాసిగూడలో బీజేపీ బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు సాయిప్రసాద్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త, నాయకులు కృషి చేయాలన్నారు. త్వరలోనే డివిజన్లలో అన్ని బూత్ కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేతి సత్యనారాయణ, మద్దెర్ల శ్యాంసుందర్, దత్తు, వీఎస్.రాజు, హన్మంతు, కొమరయ్య, చైతన్య, సంపత్, ఓంలు తదితరులు పాల్గొన్నారు.



అడ్డగుట్టలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మేథ్స్ టీచర్‌గా పనిచేసిన సత్యనారాయణ రెడ్డి పదవీ విరమణ వీడ్కోలు కార్యక్రమానికి మారేడుపల్లి ప్రభుత్వ డిప్యూటీ ఐఓఎస్ అధికారి మదన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యారు. టీచర్లు స్నేహితులు బంధువులతో పాటు సీఆర్‌పిఎఫ్, ఎంవీఎఫ్ ప్రతినిధులు ఏవీ స్వామి, సువర్ణ, ప్రవీణ్ కుమార్ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.

- (అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి)

బీఆర్ఎస్ సభకు ప్రజలు తరలి రావాలి

● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



బీఆర్ఎస్ నాయకులతో సమావేశమై ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

మారేడుపల్లి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : వరంగల్ జిల్లాలో 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోతుందని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం తన కార్యాలయంలో సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులతో సభకు సంబంధించిన అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి బస్తీ, ప్రతి కాలనీ నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు.

అనేక పోరాటాల ఫలితంగా తెలంగాణను సాధించుకున్నామని గుర్తు చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దేశానికే ఆదర్శంగా తీర్చిద్దిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని తెలిపారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే అభివృద్ధి మళ్లీ మొదటికొచ్చిందని విమర్శించారు. పార్టీ పుట్టి 25 వసంతాలు పూర్తవుతున్న నేపథ్యంలో 27న అన్ని డివిజన్లలో పార్టీ జెండాలను ఎగురవేసి పండుగను ఘనంగా నిర్వహించాలని చెప్పారు. సమావేశంలో కార్పొరేటర్ టి.మహేశ్వరి, మాజీ కార్పొరేటర్లు మల్లికార్జున్ గౌడ్, శేషు కుమారి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆకుల హరికృష్ణ, బాల్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, హన్మంతరావు, వెంకటేషన్ రాజు, పద్మారావునగర్ ఇన్‌చార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్, తలసాని స్కైలాబ్ యాదవ్, నాగులు, కిషోర్, శ్రీహరి, నరేందర్, అశోక్ యాదవ్, ఏసూరి మహేష్, లక్ష్మీపతి, కరుణాకర్ రెడ్డి, ఖలీల్, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): మూర్ఛ వ్యాధితో కిందపడి గాయాలై చికిత్స పొందుతున్న వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన మధురనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణానగర్, వెంకటగిరికి చెందిన సయ్యద్ ఖాదర్(41) ఆటో డ్రైవర్.

ఈ నెల 11న ఆటో తీసుకొని రహ్మత్‌నగర్ ఆటో స్టాండ్‌కు వచ్చాడు. చౌరస్తాలో మూర్ఛ వచ్చి కిందపడిపోయాడు. నుదట, కాలుపై గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో సోమవారం మృతి చెందినట్లు భార్య మేరాజ్ బేగం మధురనగర్ పోలీసులకు తెలిపారు.

మహిళ స్నానం చేస్తుండగా వీడియో తీసిన వ్యక్తి అరెస్ట్

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ఓ మహిళ స్నానం చేస్తుంటే రహస్యంగా వీడియోలు తీసిన వ్యక్తిని మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ మహిళ మధురానగర్‌లో ఉంటూ వస్త్రాల దుకాణంలో పని చేస్తుంది. సోమవారం ఉదయం 11గంటల సమయంలో బాత్ రూంలో స్నానానికి వెళ్లగా కిటికీపై సెల్‌ఫోన్ అమర్చి ఉంది. వెంటనే భర్తతో కలిసి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కమ్యూనిటీ హాల్‌లో కరెంట్ పని చేసే ఎం.కుమార్‌ని అదుపులోకి తీసుకొని విచారించగా గత 5సంవత్సరాలుగా ఎంతో మంది మహిళల వీడియోలు తీశానని అంగీకరించాడు.

సీనియర్ సిటిజన్స్ సమస్యలను పరిష్కరించండి



జె.ఎస్.టి సాయి

బేగంపేట, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): సీనియర్ సిటిజన్స్‌కు చేయూత నివ్వడంతో పాటు వారి సమస్యలను పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు జె.ఎస్.టి సాయి కోరారు. మోడల్ కాలనీలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ సిటిజన్స్ సమస్యలపై ఆయన మాట్లాడారు. ప్రతి మున్సిపల్ కార్పొరేషన్‌లోని ప్రతి సర్కిల్‌లో 5 డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి డేకేర్ సెంటర్‌కు ఎలక్ట్రానిక్ ట్రెడ్‌మిల్ ఇవ్వడం వల్ల వృద్ధులకు ఉపయోగంగా ఉంటుందన్నారు. సెంటర్‌కు ఇచ్చే గౌరవ వేతనాన్ని రూ.6 వేల నుంచి రూ.10 వేలకు పెంచాలని ఆయన కోరారు. కొన్ని సంవత్సరాలుగా సెంట్రల్ కమిటీ, సర్కిల్ కమిటీకి ఎన్నికలు నిర్వహించడం లేదని అన్నారు. ఎన్నికలు నిర్వహించి ప్రజాస్వామ్య పద్ధతిలో వాటిని నడిపించేలా అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ మేరకు ఇప్పటికే ఉన్నత అధికారులతో పాటు ప్రజాభవన్‌లోని ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చినట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సీనియర్ సిటిజన్స్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

సంతాప సభ



రోమన్ క్యాథలిక్ చర్చి పెద్ద పోప్ ఫ్రాన్సిస్ మరణించడంతో బేగంపేటలోని చికోటిగార్డెన్‌లో గల హోలీ ట్రినిటీ చర్చిలో జరిగిన పోప్ సంతాప సభలో పోప్ ఫ్రాన్సిస్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న పాదర్ జ్ఞాన ప్రకాశ్ తదితరులు.

- బేగంపేట, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి)

సుందర్‌నగర్ రెసిడెన్స్ నూతన కార్యవర్గం ఎన్నిక



సుందర్‌నగర్ రెసిడెన్స్ కల్చరల్ అసోసియేషన్ కార్యవర్గం

బేగంపేట, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్‌లోని సుందర్‌నగర్ రెసిడెన్స్ కల్చరల్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నికలు ఆదివారం జరిగాయి. 2025-2027 సంవత్సరానికి గాను జరిగిన ఎన్నికల్లో ప్రెసిడెంట్‌గా కంజర్ల అమరనాథ్, ప్రధాన కార్యదర్శిగా ఎ.రవికుమార్, జాయింట్ సెక్రటరీగా జి.విజయకుమార్, కోశాధికారి జి.బి.జి తిలక్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబరు ఎస్.నరేందర్‌రావును ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం పాటు తెలిపారు.

ఉద్యమకారుల హామీలు పరిష్కరించాలి



సీతాఫల్‌మండిలో నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీలో పాల్గొన్న ఎమ్మెల్సీ కోదండరామ్ తదితరులు

బౌద్ధనగర్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమకారుల హామీలను రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారించేవిధంగా తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరామ్, అద్దంకి దయాకర్, రాజ్యసభ సభ్యుడు వీహెచ్.హన్మంతరావులు తెలిపారు. సోమవారం సీతాఫల్‌మండి జీహెచ్‌ఎంసీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాలులో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్లీనరి సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఉద్యమకారులను సీఎం రేవంత్‌రెడ్డి గుర్తించారని, వారికిచ్చిన హామీలను త్వరలో నేరవేర్చుస్తారని తెలిపారని అన్నారు. గత ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోలేదన్నారు. ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. జూన్ రెండోతేదీ లోపు ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నేరవేర్చాలని పలువురు ఉద్యమకారులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వివిధ జిల్లాలు, ప్రాంతాల నుంచి వచ్చిన ఉద్యమకారులు ఈ ప్లీనరీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీలతో పాటు పలువురు నాయకులను ఉద్యమకారులు ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రమణ, మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్లు సామల హేమ, ప్రసన్నలక్ష్మి, నాయకులు మల్లారి అనిల్‌కుమార్, గగన్‌కుమార్, జానకిరెడ్డి, దయానంద్‌గంగపుత్ర, కృష్ణ, జగన్, వీరాస్వామి, కొండాస్వామి, భూపాల్, యాదిరెడ్డి శ్యామల తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్న సీఈఓ మధుకర్ నాయక్

సమస్యలను గుర్తిస్తూ.. అభివృద్ధి చేస్తున్నాం

● సీఈఓ మధుకర్ నాయక్

మారేడుపల్లి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : కంటోన్మెంట్ బోర్డు నాలుగో వార్డు పరిధి పికెట్‌లో సోమవారం బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ పర్యటించి ప్రజా సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. సదుపాయాలపై ఆరా తీశారు. మూడు ఎకరాల 18 గుంటల విస్తీర్ణంలో ఉన్న డిఫెన్స్ ల్యాండ్(ఖాళీ స్థలం)ను రాంలీల మైదానం పబ్లిక్ పార్కుగా అభివృద్ధి చేసి కంటోన్మెంట్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, డీజీ కార్యాలయం నుంచి అనుమతులు వచ్చాయని పనులు చేపట్టాలని స్థానిక సామాజిక కార్యకర్త జెట్టి ఉమేశ్వరరావు సీఈఓ దృష్టికి తీసుకువాచ్చారు. స్పందించిన సీఈఓ మాట్లాడుతూ.. అన్ని పత్రాలను, అనుమతులను పరిశీలించిన అనంతరం నిర్ణయం తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు ఇంజనీర్ దినేష్, దబేదార్ ప్రవీణ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్లు కేటాయించాలని వినతి



కలెక్టర్‌కి వినతి పత్రం అందజేస్తున్న సాధం జయరాం తదితరులు

చిలకలగూడ, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): మెట్టుగూడ డివిజన్ హమాల్‌బస్తీలో డిగ్నిటీ హౌసింగ్ స్కీమ్ పథకంలో నిర్మించిన ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించాలని లష్కర్ జిల్లా సాధన సమితి ప్రతినిధులు సోమవారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి వినతి పత్రం అందజేసారు. గతంలో నిర్మించిన 65 ఇళ్లను ఇవ్వకుండా నిలిపివేసారని,వెంటనే పూర్తి చేసి అందజేయాలని కోరారు. కలెక్టర్ సానూకూలంగా స్పందిస్తూ ఆర్‌డీఓ సాయిరాం అధికారులతో మాట్లాడి 15రోజులలోగా లబ్ధిదారులకి అందేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లష్కర్ జిల్లా సాధన సమితి ప్రధాన కార్యదర్శి సాధం జయరాం, సభ్యులు శైలేందర్, శ్రీకాంత్‌రెడ్డి, అజీజ్, రవికూమార్ తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ సామల హేమ

బౌద్ధనగర్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): ఎల్కతుర్తిలో 27న తలపెట్టిన బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ కోరారు. సోమవారం సీతాఫల్‌మండిలో ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ల పద్మారావుగౌడ్ ఆధ్వర్యంలో డివిజన్ నుంచి భారీఎత్తున మహిళలు, నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



సమస్యలను వివరిస్తున్న త్రిమూర్తి కాలనీ అధ్యక్షులు భాస్కర్ తదితరులు

కాలనీ సమస్యలు పరిష్కరించండి

మారేడుపల్లి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : కంటోన్మెంట్ పరిధిలోని మహీంద్రా హిల్స్‌లో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్‌కు త్రిమూర్తి కాలనీ ప్రెసిడెంట్ భాస్కర్ విజ్ఞప్తి చేశారు. మహీంద్రా హిల్స్ వెళ్ళే ప్రధాన మార్గంలో వాహనదారులు, పరిసరాల ప్రజలు అపరిశుభ్రంగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో పేయిడ్ టాయిలెట్స్ నిర్మించాలని, సీసీ కెమెరాలు అమర్చాలని ఆయన కోరారు. తాగునీరు సరిపోవడం లేదని రోజు విడిచి రోజు సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టాలని సీఈఓను కోరారు. అలాగే కాలనీలో ట్రాఫిక్ స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని మారేడుపల్లి ట్రాఫిక్ సీఐ దృష్టికి తీసుకువెళ్లినట్లు ఆయన తెలిపారు. సంబంధిత అధికారులు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.